చిత్ర జగత్

వెంకటేశ్వర మహాత్మ్యం

ఏడుకొండలవాడి పుట్టుపూర్వోత్తరాలలో ఇమిడివున్న ప్రేమికుల బాధగాధ అసలు కథ చేసుకొని, దానికి ఇతర పిట్ట కథల్ని చిట్టికథల్ని కలిపి, హరికథ చెప్పినట్టు ఆఖరుకు 'శ్రీమద్రమారమణ గోవిందోహరి' అనుకూడా మర్చిపోకుండా, పుల్లయ్యగారు చెప్పిన వెంకటేశ్వరమహాత్మ్యం, మనసంక్రాంతి ఆనందాన్ని అధికంచేయడానికి తెలుగుచలన చిత్రకారుల ప్రయత్నాలలో ఒకటి.

వెంకటేశ్వర మహాత్మ్యం పుల్లయ్యగారు చెప్పగలగడమే ఆయన్ని మెచ్చుకోవేందుకు కావలసిన కారణం. ఇన్ని చిలవలు, పలవలు గల కథని, కాకరపాదులా ప్రక్కమళ్ళల్లోకి కొమ్మలు పంపించిన కథని, ఒక్కబిగిని తెర కెక్కించాలనుకోవడం ఎంతో ఆత్మస్థైర్యం ఉన్నవారికితప్ప సాధ్యంగాని విషయం. ఈ ప్రయత్నం మొదట్నుంచీ చివరిదాకా ఒకే స్థాయిలో సాగకపోయినా, చాలాచోట్ల, కథలో శ్రద్ధను కొనసాగించడం కష్టమని అనిపించినా చిత్రం అంతాచూసినతర్వాత, తృప్తి కలగలేదనిమాత్రం అనలేం.

భృగుమహర్షి చేసిన అవమానానికి కలిగిన ఆవేశ కారణంగా వైకుంఠాన్ని వదలి, తనతో దానిని తీసుకవచ్చి భూలోకంలో స్థాపిస్తుంది లక్ష్మి. సిరిని కోల్పోయిన శ్రీనివాసుడు సామాన్య మానవుల్లా పరితపిస్తూ, సినీప్రేమికుడిలా అలమటిస్తూ ఏడుకొండల ప్రాంతాన్ని చేరుకొని, కొన్నాళ్లు అక్కడ, ఆవై వచ్చిన శివుడు ఇచ్చిన పాలుతాగి బతికి ఒకమనిషిని దయ్యంచేసి, వకుళ అనే పేరుతో తిరిగి కలియుగంలో అవతరించిన యశోద ఆశ్రమం చేరుకుంటాడు. యశోద పునర్జన్మకు కారణం, యశోదగా వున్నప్పుడు, అత్తగారు కావాలన్న కోరిక ఆజన్మలో తీరకపోవడం. అలాగే రామావతారం కాలమప్పుడు సీతకు 'స్టాండిన్' పనిచేసిన వేదవతి అనే ఆమెకి కూడా రాముడితో దాంపత్యం అన్న కోరిక తీరకుండా మిగిలివుంటుంది. ఆమెకూడా కలియుగంలో ఆకాశరాజు కూతురు, పద్మావతిగా పుట్టి, శ్రీనివాసుణ్ణి పెళ్లి చేసుకొంటుంది. శ్రీనివాసుడు (కలియుగంలో నరుడయిన నారాయణుడికి యశోద కలియుగ అవతారం, వకుళ పెట్టినపేరు ఇది.) ఈవిధంగా తనను వదలి ఇంకో అందాల బరిణను, అందులో సామాన్య మానవజన్మ కలదాన్ని వరించి వివాహమాడడం, లక్ష్మికి కోపకారణము అవుతుంది. అంతటితో ఆమె, అంతదాక ఆత్మశుద్ధికోసం చేస్తూవున్న తపస్సును ఆపేస్తుంది. క్రొత్తదంపతులను నిలేసి నాలుగు మాటలూ అడుగుతుంది. ఆ పరిస్థితుల్లో మనుషులు అందరు కోరుకొని కాలేని రూపాన్ని నారాయణుడు ధరించి భక్తుల్ని తరింపచేయడం మొదలుపెడతాడు.

పద్మావతి - శ్రీనివాసుల కథకి ఉద్వేగం ఇచ్చేందుకు, పద్మావతితల్లి మామూలు అడ్డాలు (అంతస్థుల వ్యత్యాసం వగైరా) చెప్పి, సినిమాల్లో దేవుళ్ళకి - మనుషులకీ కూడా ప్రేమలోపడితే ఎదురయ్యే ఒకేరకం ఇబ్బందులని బుజువు చేస్తుంది.

ఈ ఒక్క కథ చాలా బాగా బిగువుగా చెప్పారనుకొని మిగిలిన సినిమా చూసేందుకు పోతేమాత్రం ఆశాభంగం తప్పదు. ఈ కథ నీరసంగా, ఆయాసంగా, అలవాటైన బాటల మీదే సాగింది. అయితే అందువల్ల కలిగే అసంతృప్తిమాత్రం నిలిచివుండేదికాదు. నారదుడి వేషంవేసిన నాగిబాబుకి, లక్ష్మినారాయణుల సంవాద సందర్భంలో చక్కటి పోర్షన్ వ్రాసిపెట్టారు ఆత్రేయగారు. అందరికీ చక్కటిపాటలు వ్రాశారు నారపరెడ్డిగారు. పాటలకన్నిటికీ మళ్లీ ఇంకోసారి అని అడిగించే సంగీతం తయారుచేశారు పెండ్యాలగారు. కెమెరా పనితనంలో పి. ఎల్. రాయ్‌గారు ఒప్పించారు.

వీటన్నిటి సహాయంతో పుల్లయ్యగారు మాత్రం ఎప్పుడో క్రీ. పూ. నాడు

—తరువ 11-వ పేజీలో

హెచ్. యం. రెడ్డి అస్తమయం

తెలుగు సినిమాలకు తండ్రి, గురువుకూడా అయిన శ్రీ హెచ్. ఎం. రెడ్డిగారు తమ 69వ ఏట మొన్న 14 తేదీ సాయంత్రం మద్రాసులో మరణించారు.

అంతకుముందే మూగసినిమాలు చాలావాటిలో పనిచేసి, మంచిపేరు సంపాదించుకొని, 1934లో 'భక్తప్రహ్లాద' అనే మాట్లాడే మొదటి బయస్కోపు తీసి, తెలుగుటాకీ చరిత్రలో 'ఆ ఆ'లు మాసాపెట్టారు శ్రీ రెడ్డిగారు. ఈ రోజు పెద్ద పేర్లనిపించుకొంటున్న చాలామంది సినిమానవులు (చిత్తూరు వి. నాగయ్య, బి. యన్. రెడ్డి, కన్నాంబ వగైరాలు) సినిమాలకు సంబంధించిన ఆఆలు వారివద్దనే దిద్దుకొన్నారు.

హెచ్. ఎం. రెడ్డిగారిది మైసూరు సమీపంలో ఒకగ్రామం. మొదట్నుంచి వారికి నాటకాలంటే మోజు. క్రమంగా అది సినిమాలమీదకుకూడా మళ్ళింది. సహాయ దర్శ

—తరువ 11 వ పేజీలో

*** భద్రం ***

నమ్మినబంటు

పేదరైతు చంద్రయ్యకు వున్నదీ, షావుకారు భుజంగరావుకి లేనిదీ ఒక్కటే, మాట నిజాయితీ, మంచితనం.

భారతదేశంలోని విరుుతుల గ్రామాల్లో ఏదైనా కాగల ఒకఊర్లో షావుకారు భుజంగరావు. బలం, అధికారం, ధనం కలవాడు. ఆయనబలం దుష్టుల మద్దతు. ఆయన అధికారం, ఆయనంటే ఆవూళ్ళో అందరికీ వున్న భయం. ఆయన ధనం, పదిమంది నోట్లో కూడు.

పేదరైతు చంద్రయ్యబలం, ఆయన మంచితనం, భూమాతలో ఆయనకున్న విశ్వాసం. శ్రమలో ఆయనకు కలిగే ఆనందం.

ఆడితప్పని చంద్రయ్య, అమాయకుడు. సాత్వికుడు. తనగురించి ఏనాడూ కోపం తెచ్చుకోనివాడు. విధి వైపరీత్యాలను ప్రశ్నించడు. తలవ్రాత డొంకతిరుగుళ్ళను దిద్దేందుకు ప్రయత్నించడు. అపకారులకు ప్రతికారం తలపెట్టడు. వినయుడు - వినమ్రుడు - న్యాయపరుడు.

ఈ ఇద్దరి మధ్య నెయ్యంగా ప్రారంభమై కేవలం భుజంగరావు చర్యలవల్ల ఆయనవేపున మాత్రమే కయ్యంగా వృద్ధిఅయి - తిరుగా నెయ్యంగా సమాప్తమైన సంబంధాల కథ. 'పల్లెటూరి జీవితాన్ని ప్రతిబింబిస్తూ' శంభూఫిలింస్‌వారి 'నమ్మినబంటు' కొత్తదిగాని, కొత్తతరహాగాగాని యేమీ చెప్పకపోయినా, చెప్పినకాస్తని, సహజంగా, బలంగా నిగ్రహంతో చెప్పిన చిత్రం.

చంద్రయ్య విషయంలో భుజంగరావు ఆడితప్పిన మొదటిమాట - తనమామిడితోట పెంచిపెడితే రెండెకరాల మాగాణీ యిస్తాననడం.

రెండెకరాల మాగాణీ తనదవుతుంది. ఆ భూమిలోంచి బంగారం పండిస్తాడు. కూతురు లక్ష్మికి చక్కటి సంబంధం తెస్తాడు. ఈ ఆశతో చంద్రయ్య మామిడితోట పెంచుతాడు. కావడికుండలతో చెమటా-నెత్తురూ పోసి, ప్రతిచెట్టునీ కన్నబిడ్డలా పోషిస్తాడు. తోట కాపుకొస్తుంది. భుజంగరావు తోటను బేరానికి పెడతాడు. ఇస్తానన్న రెండెకరాలు దావాలో యిరుక్కొన్నాయని మాట తప్పతాడు. రెండెకరాల బీడు నాగలికి రాయి తప్ప తగలని చవట పర్రె ఒకటి చూపించి కావాలంటే అది చేసుకోపొమ్మంటాడు.

చంద్రయ్య భూమాతలో విశ్వాసంవుంచి ఆ రెండెకరాలను బాగుచేసుకొంటాడు. మోసంచేసే భుజంగరావుని భూమాత బోల్తా కొట్టిస్తుంది. ఆ రెండెకరాలు నిజంగా చవిటి పర్రకాదు. చక్కటి నేల. చంద్రయ్య తపస్సు ఫలితంగా దాంట్లో నారు నీరుకూడ పుష్కలంగా పడుతుంది. బంగారం పండుతుంది.

ఇది భుజంగరావుకి కళ్ళల్లో కారం అవుతుంది. మండేమంటలో నెయ్యి పోసినట్లవుతుంది. కట్టలు తెగిన ఆయనకోపం, నోరులేని చంద్రయ్య పశువులమీద పడుతుంది. వాటిని చిక్కుచ్చుకొంటాడు. తనకుపయోగపడకపోవడంలో కసాయివాడి దగ్గరకు తోల్తాడు.

ఈ లోపల చంద్రయ్య రెండెకరాలు, సమిష్టి సేద్యంతో, యంత్రసహాయంతో, సమష్టి కృషితో, చుట్టూవున్న మరికొన్ని ఎకరాలు కోతకొస్తాయి. రౌడీలను వెంటబెట్టుకొని పంటను ఎత్తుకుపోయేందుకు భుజంగరావు తయారవుతాడు.

దీంతో చంద్రయ్యకు సహనం సాంతమవుతుంది. తరతరాలుగా అతనిలో ఇమిడి అణిగివున్న ఆవేశం పెల్లుబుకుతుంది. మూగలకు మాటలు వస్తాయి. పౌరుషంతో అవి శంఖారావాలౌతాయి. అధికారానికి, అన్యాయానికి, నిరంకుశ, స్వార్థపరత్వానికి సవాళ్ళవుతాయి.

దర్శకులు ఆదుర్తి సుబ్బారావుగారు ఈ కథను నరాలను ముడివేసి, నెత్తురును ఉడుకెత్తించి, కోపంతో, రోషంతో మిమ్ముల ను ఆవేశపూరితులుగాచేసే విధంగా మాత్రం చెప్పలేదు. అలా చెప్పేందుకుగాని వారు ప్రయత్నంచేసివుంటే ఆ ప్రయత్నం నిష్ఫలమైనా ఫలించివుంటే నెప్పాలల ధర్మమా అని మనం ఈ చిత్రం అసలు చూసి

—తరువ 11-వ పేజీలో

శివారెడ్డి పద్యాలు

కనుపూరుకాల్వ

ఖాయమైనమాట కనుపూరు ప్రాజెక్టు
యేర్పడదన్ది కంపి రెస్టుమేట్లు
కనులు కేపామాపా ప్రారంభమవుతాయి
అర్థరేసిసారు హైకమేండ్లో.

అనుకొంటె వదిలిపెట్టడు
తన పట్టినపట్టు విడడు కస్సాగోయ్యా
తనిమీదబడితె రంతము
మెంనగా 'డొంగల్లు' అయ్యా ముఖ్యుడుదీన్లో.

వద్దు రాళ్లపాడు, వలదండి కన్నూరు,
సాకు అవసరముల నందికొండ,
ఎందుకంటె కనికి ఏమెంచ్చిలాభంల
చిల్లిగవ్వరాదు సెంటు లేదు.

సర్కారు శిస్తు

శేడో, పాల్లోశిస్తు పెరిగింది యిర్యేడు
విరుటికన్న, రైతు నెగ్గెటట్ల;
వున్న భూమిబుట్ట వుంచండి నాపేర
ఫలితమనుభవిస్త వన్నుగడెక.

శిస్తుగట్టబర్ల, చెల్లించనక్కర్లే
అప్పులిస్తె తిరిగి, అసలువడ్డీ,
యింతమంచిపాల్న యింక రాబోదండి
యిండియాలో 'ఓటు' యిస్తెచాలు!

రాజసన్మానము

మల్లిఖార్జునాన్ని మనర్యూలుమాస్టర్ని
గౌరవిస్తదంట గవర్నమెంటు
సన్నదిచ్చి, కాని సంభావనెంతైంది
లేది యెక్కడైంది తేల్లయింక.

పిలిచి కొలువులీండి, పెంచండి జీతాలు,
అడ్డవాన్నులిచ్చి ఆదుకోండి
సకలమిచ్చి మమ్మ సాకండి అయ్యోర్ల
మంకుబుద్ధి చైన మాస్కావైకే!

సిద్దీపురం కాలని

పెద్దలొచ్చిచూచి సిద్దీపురము కాల్ని
గొప్పతనము ఘనము జెప్పినారు
రాఘవయ్య కృషిని బాగశ్లాఘించారు.
యిక్కడోళ్ల కెందో లెక్కలేదు!

అఖండ స్వాగతం

నిన్న ఏ. సి. రెడ్డి నెల్లూరు దయచేస్తె
వెల్కమిచ్చినారు తెలప్రజలు
ఆడిపోసెవాళ్లు అధిక సంఖ్యాకుల్ర;
మంత్రిపదవిదెబ్బ, మహిమ కవరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 557 of 52. E. P. 241 of 58.

పల్లాప్రోలు రంగాచార్యులు —వాది.

షేక్ గాజుసాయిబు —ప్రతివాది.

యీ క్రింద నమూదైన ప్రతివాది తాలూకు స్థిరాస్థిని 1–2–1960 తేదిన పై కోర్టువారి యెదుట యేలము వేయబడును.

షెడ్యూలు:- నెల్లూరు రి. డి. ఇలాకా, నెల్లూరు సబ్ రి. లో చేరిన నెల్లూరుటవున్ 11-వవార్డు సంతపేటలో చేరిన రాజిల్లా షా సెక్కియావీధిలో ప్రతివాదికి హక్కు అనుభవముగల పాత డోర్ నెం. 482, 482/1 ర్లు, క్రొత్త డోరు నెం. 312 రు గల మిద్దెకట్టుబడి 10½ అంకణములు సదరు మిద్దెకు వెనుకవైపున వుండే పెంకుటిల్లు 2½ అంకణములు. సదరు యిండ్లకు సంబంధించిన కాళీస్థలం షుమారు 5 అంకణములు. యావత్తు హక్కులతో సహా క్రియం రూ 4000/- లు.

—R. V. గోవిందరావు - వాదిఅడ్వకేటు.

సమితుల వార్తలు

(5వ పేజీ తరువాయి)

రహదార్లు:- శేమా నర్సయ్య, మాని కొండ కొండయ్య, తోట నాగయ్య, పాపిశెట్టి చినవెంకటేశ్వర్లు, అచ్యుత సుబ్బారావు, సయ్యద్ మాలాలి.

ఆర్థికం:- పఠాన్ మహబూబ్‌ఖాన్, కనకం వెంకయ్య, మేడవరం సుబ్రహ్మణ్యం, నుసుం కాశిరెడ్డి, పిల్లి ఓబులరెడ్డి, శేషభట్టరు కృష్ణమాచార్యులు. —ఓ. వి.

వెలిగండ్ల

వెలిగండ్లసమితి స్థాయిసంఘాలకు యీ దిగువ సభ్యులు ఎన్నికైనారు.

వ్యవసాయం: కేసిరి చినరసారెడ్డి, దేవిరెడ్డి చినపుల్లారెడ్డి, సైకం పెదనరసారెడ్డి; ముక్కు వెంకటనారాయణరెడ్డి, పాలగుళ్ళ సామిరెడ్డి, ముక్కు రంగారెడ్డి.

సహకారం: మిరియం గురవయ్య, పెండి దండి చినవెంకటరెడ్డి, గుర్రాల నరసయ్య, ముక్కు చిన్నారెడ్డి, బీరం ఆదివిరెడ్డి, ముప్పాళ్ళ నారకరాజు.

విద్య: తాతపూడి రత్నమ్మ, చింతగుంట గురవయ్య, పానికొమ్ము కొండారెడ్డి, కల్లి వెంకటస్వామిరెడ్డి, నారెళ్లపాల్, ఓలేటి సుబ్రహ్మణ్యం.

రహదారులు: అన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, గంటా కొండారెడ్డి, రావులపల్లి నారయ్య, పాలగుళ్ళ వీరాంజనేయరెడ్డి, హస్తి హజరత్ రాజు, ఉడుముల సుబ్బారెడ్డి.

ఆర్థికం: వెన్న కోటిరెడ్డి, పాములపాటి వెంకటసుబ్బయ్య, ఓలేటి వెంకటసుబ్బయ్య, జనపాటి నారాయణస్వామి, బచ్చలి వెంకటనారాయణ. పానికొమ్ము రంగారెడ్డి.

నమ్మినబంటు

(10-వ పేజీ తరువాయి)

వుండకలిగే వాళ్ళెంతూడా కాదేమో. సెన్సారు గోడల, గీతల, అడ్డాల మధ్యనే జాగ్రత్తగా తిరుగుతూ, చలనచిత్ర మ.రా. పోషకులకోసం మధ్య మధ్య ఆగి, తీసేవారికి 'కాయం' పెడుతూ తీసారు. యెద్దుబండ్ల పందెం కల సన్నివేశం, పాము వాటకం, ఎద్దుబండి, జీపుకారు పందెం, భుజంగరావుగారి మరణం, గురుదత్ ఫిలింస్ తరహా ఒక 'రూరల్ డాన్స్' ఇవన్నీ ఈ కోవకు చెందేవే. కాని సన్నివేశాలను సృష్టించుకొని వాటిని తెరకెక్కించడంలో మాత్రం (వీటిలో ఘట్టమొక్క, ఎడ్ల పందెం అప్పుడు చంద్రయ్య భుజంగరావుకు దణ్ణం పెట్టినప్పటి దానికి) ప్రశంసనీయమైన ప్రతిభను, నిగ్రహాన్ని చూపించారు. కథలో వున్న బలం అంతా చూపించారు. నటులందరిలోంచి 'ఉత్తమత్వాన్ని' వదగట్టారు. ఒక్క సావిత్రి 'మానరిజమ్'ను మాత్రం మార్చలేకుండాపోయారు. అందుచేతే పల్లెపడుచు లక్ష్మి సినిమామ్మాయిగానే వుండిపోయింది. నాగేశ్వరరావుగారు నమ్మినబంటు పాత్రపోషణకు తీవ్రయత్నాన్ని, తీసుకవచ్చారు. కాని ఆ పాత్రకు పరిపూర్ణమయిన వ్యక్తిత్వం మాత్రం కల్పించలేక పోయారు. నడకలోనూ, భంగిమల్లోనూ, వీరు నాగేశ్వరరావుగారేనుమా అన్న అభిప్రాయం చాలా చోట్ల కలరేత్తింది. దీనికితోడు మానసిక పరివర్తనానంతరం వారికోసం వ్రాసిన మాటలు (ముఖ్యంగా ప్రేమసన్నివేశాల్లో) అవి పలుకుతున్నప్పుడు వారి భంగిమలు అందాకా వారాపాత్రకిచ్చిన రూపాన్ని ఒక్క దెబ్బతో పాతమార్చాయి. యింక రేలంగిగారు పోషించిన పాత్రతత్వం అది చేసిన తనులకు సరిపోయిలేదు. రంగారావుగారి చంద్రయ్య, గుమ్మడిగారి భుజంగరావు ఒకటినిమించి ఒకటిగా వున్నది.

కాని, వీటన్నిటిని మించిన ఆకాథంగం కోసరాజుగారు చేశారు. వారికింత ఆప్తమైంది, యింత సంబంధం వున్నది, వారి హృదయానికి యింత సన్నిహితమైనదీ అయిన యీ విషయంమీద వారి పాటలు ఇంకా యెంతో బాగుంటాయనుకొన్నాం.

వెంకటేశ్వర మహాత్మ్యం

(10-వ పేజీ తరువాయి)

ప్రారంభమై ఇంకా పాంతంకాని కథని చక్కగా కళ్ళకి నిండుగా చూపించారు. 'నా తిరుపతియాత్ర విశేషాలు' శీర్షిక క్రింద టి. టి. డి వారికి ఒక చక్కటి ప్రచారచిత్రం తీసిపెట్టారు. భక్తుడు బాలాజీకథని మరీబాగా చెప్పారు. ఈ సినిమాలో పెద్దపెద్ద నటీనటులుకూడా చిన్న చిన్న వేషాలువేసి నటించారు. పెద్దపెద్ద వేషాలువేసిన పెద్దనటులు మాత్రం నటన విషయంలో ఎక్కువ బెంగపెట్టుకోలేదు.

హెచ్. ఎం. రెడ్డి అస్తమయం

(10-వ పేజీ తరువాయి)

తని హోదాలో సినిమాల్లో పనిచేయడం మెందలుబెట్టారు. త్వరలోనే ప్రథమ దర్శకుల్లో ఒకరుగాను, ప్రథమశ్రేణి దర్శకుడుగాను పేరు సంపాదించారు.

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదలయిన మొదటి టాకీలన్నిటిలోనూ శ్రీ రెడ్డిగారి చేయి వున్నది. చలనచిత్రకళకోసం వారిసేవ కొంతకాలం వుత్తరాదిలోనూ తరువాత చాలాకాలం దక్షిణాదిలోను జరిగింది.

రోహిణీ సంస్థపేరిట వారి చిత్రాలు 'గృహలక్ష్మి', 'సత్యమేజయం' ఆనాడే కాదు ఏనాటికైనా మనం గర్వంగా చెప్పుకోదగ్గ చిత్రాలు. మనం ఈనాడు పారేసుకొన్న సాహసం, ధైర్యం, సమగ్రదృక్పథం వగైరా లక్షణాలు కొల్లలుగా సంతరించుకొన్న చిత్రరాజాలు అవి

పంచాంగం

అశనిపాతము

జనవరి 24 తేదిపైన 28 లోగా ధనూరాశిన చంద్ర, కుజ, గురు, శుక్ర, శనులు కలియుట కలదు కాన దేశమున పిడుగువంటి భయము కలుగును.

గృహారంభ ప్రవేశ ముహూర్తములు

ఫిబ్రవరి 10, 17 తేదీలు శుభముహూర్తములు

జనవరి తిథులు

23 శని	దశమి	రా.	11–56 గం. వ.
24 ఆది	ఏకాదశి	రా.	9–37 గం. వ.
25 సోమ	ద్వాదశి	రా.	6–55 గం. వ.
26 మంగళ	త్రయోదశి	సా.	4–26 గం. వ.
27 బుధ	చతుర్దశి	మ.	2– 5 గం. వ.
28 గురు	● అమావాశ్య	ను.	11–59 గం. వ.
29 శుక్ర	మాఘశుద్ధపాడ్యమి	ను.	11–14 గం. వ.

— నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

గూడూరు డి॥ ము॥ కోర్టులో

N. S. Cs. 513 of 50. E. P. 218 of 59.

క. వరదాచార్యులు —వాది-(D. H.)

గండవరం వెంకటసుబ్బారెడ్డి —ప్రతివాది-(J. D.)

గండవరం వెంకటసుబ్బారెడ్డిగారికి:-

యీ నెంబరున వాది డిక్రీని రాబట్టుకొనుటకు మీ తాలూకు స్థిరాస్తిని జప్తిచేసి అమలు జరుపుచున్నందుకు మీకు నేలనోటీసుకుగాను 8–2–60 తేదికి వాయిదా వేసియున్నారు. పై తేది పగలు 10 గం॥కు హాజరై ఆక్షేపణ తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

—డబ్ల్యు. వాసుదేవయ్య,
వాది (D. H.) ప్లీడరు.

నూజవీడు డి॥ ము॥ కోర్టులో

O. S. 29 of 52. E. P. 191 of 58.

వాసా జగన్నాథం ... —వాది.

బరిగెల కోటేశ్వరరావు వగైరాలు ... —ప్రతివాదులు.

యీ డిక్రీ బాకీకింద లేటు 1-వ ప్రతివాది బరిగెల భీమయ్యతాలూకు ప్రతివాదులు స్వాధీనములోనుండి యీ డిక్రీబాకీకింద 5–2–60 తేదిన యీ దిగువ సుదహరించిన ఆస్థిని పై చెప్పబడిన కోర్టువారివలన పగలు 10 గంటల లగాయతు యేలముపాట పాడబడును. వివరములు కావలసినవారు వాది వకీలుగారి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

— షెడ్యూలు —

కృష్ణా డిస్ట్రిక్టు, తిరువూరు తాలూకా, తిరువూరు సబురిజిస్టరి ఇలాకా మేడూరు గ్రామంలోని మేడూరుగ్రామ పంచాయితీబోర్డు పరిధిలో చేరిన ఇల్లు నివేశనస్థలమునకు హద్దులు: [తూ] రాజవీధి. [ద] షేకు గాలిబు సాహెబ్ తాలూకు యిల్లున్నూ, స్థలమున్నూ. కొంతి ముత్యాల పెదకోటయ్య ఇల్లు స్థలం కొంత. [ప] ముత్యాల పెదకోటయ్య పెరడు [వు] బరిగెల గోపయ్య, ఈరి వెంకయ్య వగైరాల తాలూకు ఇండ్లు ఈ హద్దులమధ్య షుమారు 300 గజముల స్థలమున్నూ యిందులోని పంచాయితీబోర్డు నెంబరు 70 గల (అసెస్మెంటు నంబరు) 2 యిళ్లున్నూ.

N. B:–సర్కారుపాట రు. 400–0–0. 1–1–47 లగాయత్తు 24–6–59 వరకు E.C. దావాలు చేయబడినది. అన్యాక్రాంతములు లేవు.

—నూరి క్రిష్ణమూర్తి, వాది వకీలు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. Cs. No. 255 of 1959.

గురిజాల ఆదినారాయుడు —వాది.

పైడి సుబ్బానాయుడు —ప్రతివాది.

పై ప్రతివాదికి దావానోటీసు

యీ నెంబరు దావా ప్రతివాదికి నోటీసు నిమిత్తం 8–2–60 తేదికి వాయిదా వేయబడి వున్నది. ప్రతివాదికిగల ఆక్షేపణలు తెలుపుకొనేది.

—జి. వి. సుబ్రహ్మణ్యం–వాదిఅడ్వకేటు.